# పెన్ పవర్

10 YEAR ANNIVERSARY 2014 - 2024

తెలంగాణ రౌండప్

సోమవారం | 6 జనవరి 2025 | పేజీలు 8


శనివారం అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాన్ని అధికారులతో పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్..



## మాదాపూర్ అయ్యప్పసొసైటీలో...

# హైడ్రా కూల్చివేతలు

మాదాపూర్ అయ్యప్పసొసైటీలోని 100 ఫీట్ల రోడ్డులో నిబంధనలు పాటించని అక్రమ కట్టడపై శనివారం జీహెచ్ఎంసి అధికారులతో సందర్శించిన హైడ్రా కమిషనర్ ఏవి.రంగనాథ్ ఐపీఎస్ పూర్తిగా పరిశీలించి ఆదివారం అక్రమ నిర్మాణాన్ని హైడ్రా బుల్డోజర్లు కూల్చివేశాయి.. ఈ అక్రమ భవన నిర్మాణాన్ని కూల్చివేస్తున్నట్టు 14 ఫిబ్రవరి 24న జీహెచ్ఎంసి షోకాజ్ నోటీసులు జారీ చేసింది.. అలాగే 26 ఫిబ్రవరి 24న స్పీకింగ్ ఆర్డర్ కూడా ఇచ్చింది.. ఆ తర్వాత హైకోర్టు కూడా రిట్ పిటిషన్ నెంబర్ 10030 ఆఫ్ 2024 పై స్పందిస్తూ అక్రమ నిర్మాణమని నిర్ధారించడంతో పాటు చర్యలు తీసుకోవాలని 19 ఏప్రిల్ 2024 తేదీన హైకోర్టు ఆదేశించింది.. హైకోర్టు ఉత్తర్వులతో 13 జూన్ 2024 తేదీన ఇదే భవనం అక్రమమని జీహెచ్ఎంసీ కొంత భాగాన్ని కూల్చివేసింది.. అయినప్పటికీ ఇవేమి పట్టించుకోకుండా..! నిర్మాణాన్ని కొనసాగించారంటూ స్థానిక అధికారులు హైడ్రా కమిషనర్ దృష్టికి తీసుకు రావడంతో హైడ్రా కమిషనర్ ఏవి.రంగనాథ్ రంగంలోకి దిగి ఆదివారం కూల్చివేతలు చేపట్టారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 5:

- మాధాపూర్‌లోని అక్రమ నిర్మాణాన్ని శనివారం పరిశీలించిన హైడ్రా కమిషనర్..
- సంబంధిత ఐదంస్థుల భవనాన్ని ఆదివారం కూల్చివేసిన హైడ్రా బుల్డోజర్లు..
- నిబంధనలు పాటించని ఏ అక్రమ నిర్మాణం అయినా కూల్చివేస్తామన్న హైడ్రా కమిషనర్..

- అయ్యప్ప సొసైటీలో 684 గజాల్లో నిర్మిస్తున్న అక్రమ భవనాన్ని శనివారం హైడ్రా కమిషనర్ పరిశీలించారు.
- జీహెచ్ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా..! యధేచ్ఛగా నిర్మాణ పనులు..!
- షోకాజ్‌నోటీసు ఇచ్చినా పట్టించుకోక పోవడంపై హైడ్రా కమిషనర్ తీవ్రంగా స్పందించారు..
- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు వహిస్తూ చర్యలు..





మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో హైడ్రా బుల్డోజర్లతో కూల్చివేతలు..

## మా నాన్న నర్సిరెడ్డి ఎన్నో పోరాటాలు చేశారు... ప్రభుత్వానికి ఆయన పేరు గుర్తుకురాలేదా?



- పాలమూరు ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు ఎందుకన్న డీకే అరుణ
- ప్రాజెక్టు కోసం జైపాల్ రెడ్డి చేసింది ఏముందని ప్రశ్న
- జిల్లా కోసం తన తండ్రి, సోదరుడు ప్రాణాలు అర్పించారని వెల్లడి

-4 లో

## జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లుతోంది

- హైదరాబాదులో ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు
- హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- ఏ రంగంలో ఎంత ఎత్తుకు ఎదిగినా సొంత భాషను మర్చిపోరాదని సూచన

-4 లో



# మాదాపూర్ అయ్యప్పసొసైటీలో.. హైడ్రా కూల్చివేతలు..





- మొదటి పేజి తరువాయి

తెలంగాణలో హైడ్రా అధికారుల దూకుడుకు కొద్దిపాటి విరాంమ ఇచ్చినప్పటికీ..! గ్రౌండ్ వర్క్ చేస్తూనే అక్రమ నిర్మాణాలను గుర్తించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది.. హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతల పరంపరా రోజుకో చోట కొనసాగుతూనే ఉంది.. ఆదివారం మాదాపూర్‌లో ఓ భారీ అక్రమ నిర్మాణాన్ని హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మిస్తున్న ఐదంస్తులహౌ బిల్డింగ్ కూల్చేశారు..ఆదివారం హైడ్రా అధికారులు. అయ్యప్ప సొసైటీలోని నిర్మాణం వద్దకు భారీగా పోలీసులు మోహరించారు.. పోలీసుల భద్రత నడుమ అయ్యప్ప సొసైటీలోని అక్రమ కట్టడాలను కూల్చివేసింది.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా..! హైడ్రా అధికారులు ముందస్తు చర్యల్లో భాగంగా జాగ్రత్తలు తీసుకున్నారు.. కూల్చివేస్తున్న భవనం 100 ఫీట్ల రోడ్డు పక్కనే ఉండటంతో పవర్ సప్లై నిలిపిపేశారు. భవనాన్ని కూలుస్తున్న సమయంలో ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపి వేశారు. దీంతో వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు సమాచారం.. నిబంధనలు పట్టించుకోకుండా నిర్మించే ఏ నిర్మాణాన్ని అయినా, కూల్చేస్తామని హైడ్రా అధికారులు ముందస్తు హెచ్చరికలని బిల్డర్‌లు బేఖాతర్ చేస్తున్నారు.. ఇప్పుడు అయ్యప్ప సొసైటీలో నిర్మించిన అక్రమ భవనం కూడా రూల్స్‌ను అతిక్రమించి కట్టిందేనని హైడ్రా అధికారులు తెలిపారు.. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్, గ్రౌండ్‌తో పాటూ 5 అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారని, అక్కడ స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుల మేరకు బిల్డింగ్‌ను పరిశీలించిన అధికారులు కూల్చివేశారు..

## మాధాపూర్ అక్రమ నిర్మాణాన్ని..శనివారం పరిశీలించిన హైడ్రా కమిషనర్..

శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ విలేజీలోని అయ్యప్ప సొసైటీలో 684 గజాలలో అక్రమంగా నిర్మించిన భవనాన్ని శనివారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు.. జీహెచ్ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా..సెల్లార్, గ్రౌండ్‌ఫ్లోర్‌తో పాటు 5 అంతస్తుల భవనాన్ని నిర్మించడంపై స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు, రెవెన్యూ, జీహెచ్ ఎంసీ అధికారులతో కలసిహహైడ్రా కమిషనర్ అయ్యప్ప సొసైటీలోని 100 ఫీట్ల రోడ్డుకు ఆనుకుని ఉన్న కట్టడాన్ని శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.. అక్రమ నిర్మాణ దారుడు గతంలోనే పలు హెచ్చరికలను బేఖాతర్ చేసి బరితెగించి నిర్మాణం పూర్తి చేయడాన్ని దృష్టిలో ఉంచుకొని.. శనివారం అక్కడికక్కడే జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ అధికారులు ఇచ్చిన షోకాజ్ నోటీసులతో పాటు హైకోర్టు ఉత్తర్వులను కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ పరిశీలించారు.. అక్రమ కట్టడమని హైకోర్టు నిర్ధారించినప్పటికీ..! కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా భవనాన్ని నిర్మించడంపై జీహెచ్ ఎంసీ అధికారులు కూల్చివేతకు సంబంధించి షోకాజ్ నోటీసు ఇచ్చినా పట్టించుకోకుండా భవనాన్ని నిర్మించడాన్ని హైడ్రా కమిషనర్ తీవ్రంగా పరిగణించారు.

# ఇకపై ప్రతి సోమవారం.. హైడ్రా ప్రజావాణి..

- ఫిర్యాదు దారులకు హైడ్రా కమిషనర్ నేరుగా ఆహ్వానం..
- ప్రభుత్వ సెలవులు మినహాంచి.. ప్రతి సోమవారం ప్రజావాణిలో హైడ్రా ఫిర్యాదులు..
- ఆదివారం ఎక్స్‌లో హైడ్రా కమిషనర్ ఏవి.రంగనాథ్ ప్రకటన జారీచేశారు..
- ఫిర్యాదుకు సంబంధించిన ఆధారాలతో పాటు పూర్తి వివరాలతో కార్యాయానికి రావాలి..
- ఏమైనా సందేహాలుంటే 040-29565758, 29560596 నెంబర్లలో సంప్రదించాలి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 5:** చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ, నాలాలు, ప్రభుత్వ, ప్రజావసరాలకు కేటాయించిన స్థలాలను కాపాడడంతో పాటు.. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలకు అండగా నిలబడి సహాయ సహకారాలు అందించేందుకు..! హైడ్రా ఇప్పుడు ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించడానికి సిద్ధమైంది.. ఇందుకోసం ప్రతి సోమవారాన్ని కేటాయిస్తూ (ప్రభుత్వ సెలవులు మినహాయించి) ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు హైడ్రా కమిషనర్ ఏ.వి రంగనాథ్ ఐపిఎస్ తెలిపారు.. చెరువులు, ప్రభుత్వ భూములు, స్థలాలు, నాలాలు, పార్కులు ఇలా ప్రజావసరాలకు సంబంధించిన స్థలాలు పరిరక్షణలో ప్రజలను భాగస్వామ్యం చేసే క్రమంలో ప్రతి సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.. ప్రజల నుంచి ఫిర్యాదులతో పాటు సలహాలను కూడా స్వీకరించడానికి ఈ కార్యక్రమాన్ని ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు,
తిరిగి 3.00 గంటల నుంచి 5.30 గంటల వరకూ రాణిగంజ్‌లోని బుద్ధభవన్‌లో ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.. ఫిర్యాదుకు సంబంధించిన అన్ని ఆధార పత్రాలతో పాటు పూర్తి వివరాలు తీసుకుని కార్యాయానికి రావాలని హైడ్రా కమిషనర్ సూచించారు. ఏమైనా సందేహాలుంటే 040 - 29565758, 29560596 నంబర్లలో సంప్రదించాలన్నారు



హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ ఐపీఎస్..

ఆకుల సతీష్ ఆధ్వర్యంలో కైసర్‌నగర్ సమస్యలపై క్షేత్రస్థాయిలో పర్యటన..





# ఎమ్మెల్యే సారూ..! దత్తత హామీలు ఉత్తుత్తివేనా..!

## కైసర్ నగర్ వాసులతో ఆకుల సతీష్ కాలనీలో క్షేత్రస్థాయి పర్యటన..

- కుత్బుల్లాపూర్ గాజులరామారం 125 డివిజన్ కైసర్‌నగర్ సమస్యలపై ఎమ్మెల్యే హామీలు..
- కైసర్‌నగర్‌ను దత్తత తీసుకుంటానని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఎమ్మెల్యే హామీ..
- నియోజకవర్గం నిధులతో కబ్జాదారులకు సీసీరోడ్లు వేస్తున్న ఎమ్మెల్యేకు పేదలకాలనీ కనిపించలేదా..?
- బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ స్థలంలో రూ.60 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో సీసీరోడ్లు..
- నిధుల దుర్వినియోగంతో కబ్జాదారులకు సీసీరోడ్లు.. దత్తత గ్రామానికి ఎమ్మెల్యే మొండిచేయి..

నియోజకవర్గం అభివృద్ధి నిధుల పేరుతో ప్రభుత్వ భూమిలో రూ.60 లక్షలు వెచ్చించి సీసీరోడ్లు వేయించి ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యేకు..! రేణుకా ఎల్లమ్మ సాక్షిగా కైసర్ నగర్ కాలనీ సమస్యలపై దత్తత హామీలు ఏమయ్యాయి అంటూ ఆకులసతీష్ తీవ్రంగా ప్రశ్నించారు.. కబ్జాదారులకు నియోజకవర్గం స్పెషల్ డెవలప్‌మెంట్ నిధులు మంజూరు చేయించి రెవెన్యూ అధికారులని కట్టడిచేసి..? నియోజకవర్గంలోని దుండిగల్ గండిమైసమ్మ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమి కేసు..! హైకోర్టు పరిధిలో ఉండగానే కబ్జాదారులకు, ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేస్తూ.. సీసీరోడ్లు ఏ ప్రకారం నిర్మించారని సతీష్ ప్రశ్నించారు.. ఓట్లకోసం దత్తత హామీలు నెరవేర్చక పోవడంపై ఆకుల సతీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 5:**





ఎమ్మెల్యే దత్తత హామీలు ఇచ్చిన ఎల్లమ్మ ఆలయంలో ఆకుల సతీష్ ప్రెస్‌మీట్..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని కైసర్‌నగర్‌లో కాలనీ వాసులతో కలిసి ఆకుల సతీష్ పర్యటించారు.. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పి.వివేకానంద కైసర్ నగర్‌కి ఇచ్చిన దత్తత హామీలను మరిచి పోయాడని ఎద్దేవచేశారు.. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో గాజుల రామారాం డివిజన్, కైసర్ నగర్ గ్రామంలో దాదాపు 1,000 వరకు నిరుపేదలు నివాసముండే..!సుమారు 100 సమస్యలు ఉన్న కాలనీ రోడ్ల మరమ్మతులు ,నూతన రోడ్డు, డ్రైనేజ్ మరమ్మత్తులు, నూతన డ్రైనేజ్ లైన్, త్రాగునీరు, పైప్‌లైన్ ఏర్పాటును ఎమ్మెల్యే విస్మరిస్తున్నారని ఆకులసతీష్ ఆరోపించారు.. రోజు విడిచి రోజు తాగునీరు సరఫరా, విద్యుత్ లైన్ స్తంభాల ఏర్పాటు, వైకుంఠధామంలో కనీస వసతులు లేవని..! పరిశుభ్రత వంటి మౌలిక వసతులు కల్పిస్తానని, కైసర్ నగర్‌ని దత్తత తీసుకుంటానని..! టిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గత శాసనసభ ఎన్నికల్లో భాగంగా..! కైసర్‌నగర్ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రజలకు హామీలుఇచ్చి గెలిచిన వివేకానంద..!



### దత్తత హామీలు నీటి మూటలేనా..?

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద దత్తత విషయాన్ని మర్చిపోవడంపై ప్రజల తరపున ఆకుల సతీష్ నిలదీశారు..పలువురు బిజెపి నాయకులతో కలిసి ఆకులసతీష్ కైసర్ నగర్‌లో పర్యటించారు.. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు పరిశీలించడంతో పాటు, రోడ్లు మంచినీరు విద్యుత్ సమస్యలపై ప్రజల కష్టాలను స్వయంగా వారితో మాట్లాడి తెలుసుకున్నారు.. ఎమ్మెల్యే వివేకానంద హామీలతో ఎన్నికల్లో గట్టెక్కినాక, మర్చిపోయి, మోసపూరిత మాటలతో మూడోసారి గెలిచిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద..! గెలిచి ఏడాది గడిచినా..! దత్తత హామీలు నెరవేరలేదని అన్నారు.. తక్షణమే ప్రజల క్షమాపణలు చెప్పి, కైసర్ నగర్ కి సొంత నిధులతో అయినా..! ఎమ్మెల్యే అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.. లేనియెడల ఎమ్మెల్యేను అక్కడికక్కడే నిలదీస్తామని హెచ్చరించారు.. కైసర్ నగర్‌లో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి జిహెచ్ఎంసి అధికారుల దృష్టికి సోమవారం ప్రజావాణికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జయశంకర్ గౌడ్ ,చందు, అరుణ్ రావు, ముఖేష్, మురళి, పాండు, మోహన్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు..



# జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లుతోంది

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాదులో జరుగుతున్న ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. దేశంలో హిందీ తర్వాత అత్యధికులు మాట్లాడే భాష తెలుగు అని పేర్కొన్నారు. తెలుగుభాష ఉనికిని, మనుగడను, మన సంప్రదాయాన్ని కోల్పోకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లుతోందని, ఈ విషయంలో అందరూ ఆలోచించాలని అన్నారు. "గతంలో దేశ రాజకీయాల్లో ఎందరో తెలుగువారు క్రియాశీలకంగా వ్యవహరించారు. నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్, కాకా వెంకటస్వామి, జైపాల్ రెడ్డి, వెంకయ్యనాయుడు వంటి నేతలు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. రాజకీయం, సినీ, వాణిజ్య రంగాల్లో రాణించినప్పటికీ మన భాషను మర్చిపోరాదు. పరభాషా జ్ఞానం సంపాదిస్తే మంచిదే... కానీ సొంత భాషను గౌరవించాలి.

తెలుగు భాషను గౌరవించే క్రమంలో, ఇటీవల రైతు రుణమాఫీ జీవోను తెలుగులోనే ఇచ్చాం. అలాగే, న్యాయస్థానాల్లో తీర్పుల ప్రతులు తెలుగులో ఉంటే ఎంతోమందికి ఉపయుక్తంగా ఉంటుంది" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "తెలంగాణ, ఏపీ... రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా ముందుకు వెళ్లాలి. తెలంగాణ రైజింగ్ నినాదంతో, అభివృద్ధి ప్రణాళికలతో తెలంగాణలో ముందుకు వెళుతున్నాం. ప్రపంచంలో అత్యున్నత నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. విదేశాల్లో స్థిరపడిన తెలుగువారు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. పెట్టుబడులతో వచ్చేవారికి సింగిల్ విండో అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని వివరించారు.

# మా నాన్న నర్సిరెడ్డి ఎన్నో పోరాటాలు చేశారు... ప్రభుత్వానికి ఆయన పేరు గుర్తుకురాలేదా?

**హైదరాబాద్ పెన్ పవర్:**పాలమూరు ప్రాజెక్టుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం జైపాల్ రెడ్డి పేరు పెట్టడాన్ని ఖండిస్తున్నామని బీజేపీ ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టు కోసం జైపాల్ రెడ్డి చేసింది ఏముందని ప్రశ్నించారు. కావాలంటే, నల్గొండ జిల్లాలో ప్రాజెక్టులకు జైపాల్ రెడ్డి పేరు పెట్టుకోవాలని సూచించారు. "పాలమూరును సస్యశ్యామలం చేసేందుకు మా నాన్న నర్సిరెడ్డి ఎన్నో పోరాటాలు చేశారు. చిట్టెం నర్సిరెడ్డి పేరు ప్రభుత్వానికి గుర్తుకురాలేదా? సీఎం రేవంత్ రెడ్డికి చరిత్ర తెలియకపోయినా, మా నాన్న సేవలు సీనియర్ మంత్రులకు గుర్తులేవా? జిల్లా కోసం మా నాన్న, సోదరుడు ప్రాణాలు అర్పించారు" అని డీకే అరుణ పేర్కొన్నారు.

# పెళ్లిలో కలియోన్ కా చమన్ డ్యాన్స్... స్టెప్పులేసిన పెళ్లికూతురు.. వధువు తల్లి.. సోదరి..

**హైదరాబాద్ పెన్ పవర్:**ఒకప్పుడు పెళ్లి కూతురు పెళ్లి పీటల మీదకు సిగ్గుపడుతూ తలదించుకుని ఒద్దికగా వచ్చేది.. పెళ్లి అంటే హడావిడిగా ఉండేది.. ఆడ పెళ్లి వారు .. మగపెళ్లి వారికి మర్యాదలు చేయడంలో దృష్టి సారించేంవారు. అయితే కాలంతో వచ్చిన మార్పుల్లో భాగంగా పెళ్లిళ్ల హడావిడి మారిపోయింది. అంతేకాదు పెళ్లి వేడుకలో వధువు.. వరుడు.. వాళ్ల బంధువులు చేసే డ్యాన్స్ లు సోషల్ మీడియాలో రచ్చ చేస్తున్నాయి,

తాజాగా సోషల్ మీడియాలో ఓ పెళ్లికి సంబంధించిన వీడియో వైరల్ అయింది. ఈ వీడియోలో వధువు తల్లితో పాటు ..వధువు సోదరి.. ముగ్గురు కలిసి బాలీవుడ్ ఐకానిక్ ట్రాక్ 'కాలియోన్ కా చమన్ సాంగ్ కు డ్యాన్స్ వేసి అతిథులను విస్మయానికి గురిచేశారు. ఈ డ్యాన్స్ ను చూసిన గెస్ట్ లు నవ్వుకున్నారు. ఈ వీడియో క్లిప్ ఇన్స్టాగ్రామ్‌లో 'ఖాతా షేర్ అయింది.



ఈ వీడియోలో ఇద్దరు కుమార్తెలు రాధిక శర్మ .. రసిక శర్మ ఉన్నారు, వారిలో ఒకరు వధువు. వీరు ముగ్గురూ, వారి కులాచారం ప్రకారం దుస్తుల ధరించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా ఇప్పటి వరకు ( వార్త రాసే సమయానికి)6.6 మిలియన్ల వీక్షణలు వచ్చాయి. దీనిపై స్పందించిన నెటిజన్లు.. అమ్మ .. అందంగా ఉందని కొందరు పోస్ట్ చేయగా .. మరికొందరు డ్యాన్స్ అదుర్స్ అని ప్రశంశించారు. ఇంకొందరు కాలియోన్ కా చమన్ డ్యాన్స్ ను దొంగిలించిందని కామెంట్ చేశారు.

# హైదరాబాద్ మెట్రో ట్రైన్‌కు సంబంధించి బిగ్ అప్‌డేట్.. అటు కూడా మెట్రో..!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఓల్డ్ సిటీ మెట్రో భూసేకరణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. మెట్రో ప్రాజెక్ట్ వల్ల ఎఫెక్ట్ అయ్యే ప్రభావిత ఆస్తుల యజమానులకు సోమవారం(6.01 .2025) చెక్కులను పంపిణీ చేయనున్నట్లు హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఓల్డ్ సిటీలో రెండో దశ మెట్రో పనులను ప్రారంభించడానికి మార్గం సుగమం అవుతోంది. ప్రభావిత ఆస్తుల యజమానులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడానికి ముహూర్తం ఖరారు చేసింది. కారిడార్-6 లో ఎంజీబీఎస్ - చంద్రాయణ్ గుట్ట మార్గంలో 1100 ప్రభావిత ఆస్తులు ఉండగా, పెద్ద ఎత్తున వాటి యజమానులు స్వచ్ఛందంగా తమ స్థలాలను మెట్రో రైలు నిర్మాణం కోసం ఇవ్వడానికి ముందుకు వచ్చారని ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. ఇంతవరకు 169 మంది వారి యొక్క అనుమతి పత్రాలను ఇచ్చారని ఆయన తెలిపారు. వాటిలో 40కి పైగా ఆస్తుల యాజమాన్యానికి సంబంధించిన ధ్రువీకరణ పూర్తయిందన్నారు. తొలి దశలో ఈ 40కి పైగా ఆస్తుల యజమానులకు ఈ నెల 6వ తేదీ (సోమవారం) మధ్యాహ్నం 2 గంటలకు చెక్కుల పంపిణీ చేయాలని నిర్ణయించినట్టు ఎన్వీఎస్ రెడ్డి పేర్కొన్నారు. వారికి నష్టపరిహారాన్ని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చెక్కుల రూపంలో అందజేయనున్నారు. ప్రభావిత ఆస్తులకు చదరపు గజానికి రూ. 81,000/- ఇవ్వడానికి ఇప్పటికే జిల్లా కలెక్టర్ నిర్ణయించారని, దీనితో పాటు రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ చట్టం ప్రకారం, పునరావాస పరిహారం, తొలగించే నిర్మాణాలకు కూడా నష్టపరిహారాన్ని అర్హులైన ఆస్తుల యజమానికి ఇవ్వడం జరుగుతుందని ఎన్వీఎస్ రెడ్డి స్పష్టం చేశారు. భూసేకరణ చట్టానికి లోబడి నష్టపరిహారాన్ని జిల్లా కలెక్టర్ నిర్ణయం ప్రకారం చెల్లిస్తున్నామని ఆయన తెలిపారు. లక్డీకాపుల్ దగ్గర ఉన్న హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు త్వరితగతిన మెట్రో పనులు చేపట్టడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# ఓయో సంచలన నిర్ణయం.. ఇకనుంచి పెళ్లి కాని జంటలకు రూమ్ ఇవ్వరంట..




**హైదరాబాద్ పెన్ పవర్:**ట్రావెల్ బుకింగ్ సంస్థ ఓయో కస్టమర్స్ కు షాకింగ్ న్యూస్ చెప్పింది. కొత్త చెక్ - ఇన్ పాలసీలో భాగంగా ఇక నుంచి పెళ్లికాని జంటల కు రూమ్స్ బుకింగ్ ఉండదని ప్రకటించింది. కొత్త సంవత్సరం చెక్-ఇన్ పాలసీలో భాగంగా ఈ నిర్నయం తీసుకున్నట్లు తెలిపింది.

**రూమ్స్ కావాలంటే ఈ ప్రూఫ్స్ తప్పనిసరి**

పెళ్లి కాని జంటలకు రూమ్ ఇవ్వమని చెప్పిన ఓయో.. రూమ్స్ కావాలంటే కచ్చితంగా కొన్ని డాక్యుమెంట్లు కావాలని తెలిపింది. పెళ్లి అయినట్లుగా కచ్చితమైన ప్రూఫ్స్ ఉంటేనే అనుమతి ఉంటుందని ప్రకటించింది.

**మొదటగా ఆ నగరం నుంచే:**

ఓయో తమ పార్ట్నర్ హోటల్స్ కు ఇచ్చిన కొత్త చెక్ - ఇన్ పాలసీలో పెళ్లి కాని జంటలకు రూమ్స్ ఇవ్వకూడదని తెలిపింది. అయితే అది మొదటగా మీరట్ నగరం నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపింది. సమాజం నుంచి చాలా ఎక్కువ మొత్తంలో అభ్యర్థనలు వచ్చినందున ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఓయో ఒక ప్రకటనలో తెలిపింది. కస్టమర్స్ విశ్వాసాన్ని నిర్మించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఓయో తెలిపింది. ఇప్పటి వరకు కపుల్స్ కే ఇవ్వాలన్న నిబంధనలు లేకపోవడంతో ఓయో కు భారీ ఎత్తున రెవెన్యూ వచ్చేది. అయితే ఆదాయాన్ని వదులుకొని ఈ నిబంధనలను ఓయో అమలు చేస్తుందా అని కొందరు సందేహిస్తున్నారు.

# మేడ్చల్ చెక్ పోస్టులో ఘోర రోడ్డు ప్రమాదం.. టీవీఎస్ బైక్‌ను ఢీ కొట్టి మీద నుంచి వెళ్లిన లారీ..




**హైదరాబాద్ పెన్ పవర్:**: యాక్సిడెంట్ అంటే ఒక బైకో, కారో రోడ్డు మీద పడటం కాదు. ఒక కుటుంబం మొత్తం రోడ్డు మీద పడిపోవడం. సన్నాఫ్ సత్యమూర్తి సినిమాలో బన్నీ చెప్పే డైలాగ్ ఇది. ఇది కేవలం సినిమాలో ఒక డైలాగ్ మాత్రమే కాదు వాస్తవం కూడా. యాక్సిడెంట్ జరిగితే ఒక కుటుంబం మొత్తం నడిరోడ్డు పడుతుంది. అలాంటిది.. కుటుంబంలో నలుగురు ఉంటే ఆ నలుగురిలో ముగ్గురు యాక్సిడెంట్ లో ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం పరిస్థితి ఊహించుకుంటేనే దు:ఖం తన్నుకొస్తుంది. మేడ్చల్ జిల్లాలో ఇదే ఘటన జరిగింది. ఒక లారీ ఆ కుటుంబాన్ని మృత్యువులా కబళించింది. టీవీఎస్ బైక్‌పై వెళుతున్న భార్యాభర్తలను లారీ పొట్టనపెట్టుకుంది. కొడుకు, కూతురులో.. పాప కూడా చనిపోయింది. కొడుకు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు.

మేడ్చల్ చెక్ పోస్టులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం మిగిల్చిన విషాదం ఇది. టీవీఎస్ వాహనాన్ని లారీ ఢీ కొట్టింది. టీవీఎస్ పై ప్రయాణిస్తున్న భార్య, భర్త, కూతురు, కొడుకుతో మేడ్చల్‌కి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురి పై నుంచి లారీ దూసుకెళ్లింది. ప్రమాదంలో భార్యాభర్తతో పాటు కూతురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. కొడుకు కాళ్లపై నుంచి లారీ వెళ్లడంతో రెండు కాళ్ళు విరిగిపోయాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదానికి కారణమైన డ్రైవర్ లారీని అక్కడ వదిలేసి భయంత పరారైనట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మధ్యాహ్నం వరకూ సంతోషంగా గడిపిన ఈ కుటుంబం సాయంత్రానికి ఇంతటి ఘోర పరిస్థితిని ఎదుర్కోవాల్సి రావడం శోచనీయం. కొన్నికొన్ని సందర్భాల్లో మనం ఎంత జాగ్రత్తగా వెళుతున్నప్పటికీ కొందరి నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోతుంటాయి. ఈ దుర్ఘటనలో కూడా డ్రైవర్ నిర్లక్ష్యం మూడు నిండు ప్రాణాలను బలి తీసుకుందని ప్రమాద సమయంలో అక్కడున్న ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. పోలీసులు ఆ దగ్గర్లోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. అసలు ఈ ప్రమాదంలో తప్పు ఎవరిదో తేల్చే పనిలో ఉన్నారు.

**అసలు ఈ యాక్సిడెంట్ ఎలా జరిగిందంటే..**

మేడ్చల్ చెక్ పోస్టులో ఘోర రోడ్డు ప్రమాదం కూతురితో సహా భార్యాభర్తలు మృతి, కుమారుడికి తీవ్ర గాయాలు

కాకినాడకు చెందిన సాగి బుల్లబ్బాయి నగరంలోని ఉప్పల్ లో నివాసముంటూ ఉదయం పూట టిఫిన్ నడిపిస్తూ జీవనం సాగిస్తున్నాడు

మధ్యాహ్నం(05.01.2025) మేడ్చల్ ఎల్లంపేటలో ఉంటున్న వారి బంధువులను పరామర్శించేదుకు ఉప్పల్ నుంచి వెళుతున్న ఫ్యామిలీ

ద్విచక్ర వాహనాంపై భార్యాభర్త, ఇద్దరు పిల్లలు మేడ్చల్ వెళుతుండగా చెక్ పోస్ట్ వద్ద అతి వేగంగా నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తూ వస్తున్న నాగాలాండ్ కు చెందిన కంటైనర్ లారీ వెనుక నుంచి ఢీ కొట్టడంతో కూతురు.. భార్యాభర్తలు స్పాట్‌లోనే మృతి

లి పిల్లాడి కాలిపై నుంచి లారీ దూసుకెళ్లగా బాబు రెండు కాళ్లు విరిగిపోయాయి. నొప్పికి విలవిలలాడిపోతూ ఏడుస్తున్న పిల్లాడిని ఆసుపత్రికి తరలించారు

మృతులు సాగి బుల్లబ్బాయి ( 37), సాగి లావణ్య ( 32), సాగి హర్షిత దేవి (8 ). సాగి సిద్ధేశ్వర్ (6 ) అపస్మారక స్థితిలో చికిత్స పొందుతున్నాడు

లారీని అక్కడే వదిలేసి పరారైన డ్రైవర్.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న మేడ్చల్ పోలీసులు

## మియాపూర్ లో గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్య....




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లోని మియాపూర్ లో గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మియాపూర్ పోలీస్ స్టేషన్ లిమిట్స్ లోని హాఫీజ్ పెట్ లో చోటు చేసుకుంది ఈ ఘటన. శనివారం ( జనవరి 4, 2025 ) చోటు చేసుకున్న ఈ గహట్నానకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి.హాఫీజ్ పేట్ రైల్వే స్టేషన్ లో శనివారం అర్ధ రాత్రి వ్యక్తి పై సిమెంట్ ఇటుకలతో తల పై మొది హత్య చేసినట్లు తెలిపారు పోలీసులు.స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.హత్య కు గురైన వ్యక్తి వయసు సుమారుగా 30-35 సంవత్సరాలు ఉంటాయన్న తెలిపారు పోలీసులు.క్లూస్ టీం తో వివరాలు సేకరించి నిందితుల కోసం గాలిస్తున్నారు పోలీసులు. హత్యకు గల కారణాలు వంటి ఇతర వివరాలు తెలియాల్సి ఉంది.

## సీఎంఆర్ కాలేజీ కేసులో మరో ఇద్దరు అరెస్ట్..




**హైదరాబాద్ పెన్ పవర్:** సీఎంఆర్ కాలేజీ కేసులో మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు పోలీసులు. విద్యార్థునుల పట్ల అసభ్యకర వ్యాఖ్యలు చేయడమే కాకుండా హాస్టల్ బాత్ రూముల్లో తొంగిచూసినందుకు గాను బీహార్ కి చెందిన కిశోర్, గోవింద్ లను ఆదివారం ( జనవరి 5, 2025 ) అరెస్ట్ చేశారు పోలీసులు. ఈ ఇద్దరితో పాటు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు పోలీసులు. కాలేజీ చైర్మన్ చామకూరు గోపాల్‌రెడ్డి,కాలేజీ డైరెక్టర్ జంగారెడ్డి, ప్రిన్సిపాల్ అనంతనారాయణ, వార్డెన్ ప్రీతిరెడ్డి, క్యాంపస్ వార్డెన్ ధనలక్ష్మిపై కేసు నమోదు చేశారు పోలీసులు. తమను ఉద్దేశించి అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కిశోర్, గోవింద్ లపై ఫిర్యాదు చేసినప్పటికీ యాజమాన్యం పట్టించుకోలేదని విద్యార్థునులు ఆరోపిస్తున్నారు.సీఎంఆర్ కాలేజీ లేడీస్ హాస్టల్ బాత్ రూమ్ లో విద్యార్థినుల నగ్న వీడియోలు చిత్రీకరణ ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. బాత్ రూమ్ లో ఫోన్ పెట్టి తమ ప్రైవేట్ వీడియోలు రికార్డ్ చేశారంటూ విద్యార్థినులు రోడ్డెక్కడంతో ఈ ఘటనను పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు.

ఈ కేసు విచారణలో పోలీసులు దర్యాప్తు స్పీడప్ చేసిన పోలీసులు బుధవారం (జనవరి 1, 2025) కుకింగ్ డిపార్ట్మెంట్ లోని ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు..గురువారం (జనవరి 2,2025 ) మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.

## హైడ్రా దూకుడు.. ఐదంస్తుల అపార్ట్‌మెంట్ నేలమట్టం

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్‌లోని చెరువులు, కుంటలను కాపాడడమే లక్ష్యంగా తీసుకొచ్చిన హైడ్రా.. మళ్లీ దూకుడు మొదలుపెట్టింది. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టాక వెంటనే హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చారు. ఇప్పటికే హైడ్రా వందలాది కట్టడాలను నేలమట్టం చేసింది. అలా.. 200 ఎకరాల వరకు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. తాజాగా.. తన పనిని మరోసారి ప్రారంభించింది.ఇప్పటివరకు ఆక్రమణకు గురైన మీరాలం, బమ్ రుక్ ఉద్ దౌలా, మాదాపూర్ తమ్మిడికుంట వంటి ఎనిమిది చెరువులు, 12 పార్కుల భూములను హైడ్రా కాపాడింది. అలాగే.. ఆయా చెరువుల పరిధిలోని ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన కట్టడాలను కూల్చింది. ఆ స్థలాలను విముక్తి కల్పించింది. అలాగే.. రాయదుర్గం పరిధిలని ఖాజాగూడ భగీరథమ్మ చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్లో నిర్మించిన ఇళ్లను, దుకాణాలను సైతం తొలగించింది.

తాజాగా.. శేరిలింగంపల్లి పరిధిలోని ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మించిన భారీ అపార్ట్‌మెంట్‌ను కూల్చివేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో 684 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ అపార్ట్‌మెంటును నిర్మించారు. ప్రస్తుతం ఇంకా ఇది నిర్మాణ దశలోనే ఉంది. దాదాపు చివరి దశలో ఉంది. ఈ అపార్ట్‌మెంట్ అక్రమంగా నిర్మిస్తున్నారంటూ స్థానికుల నుంచి హైడ్రాకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. హైకోర్టు, జీహెచ్ఎంసీ ఆదేశాలు జారీ చేసినా అక్రమ నిర్మాణం కొనసాగుతున్నాయంటూ స్థానికులు హైడ్రా దృష్టికి తీసుకెళ్లారు.

ఈ క్రమంలో నిన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు అయ్యప్ప సొసైటీని సందర్శించారు. 100 ఫీట్ రోడ్డు పక్కనే నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్ నిర్మాణం అక్రమమని తేల్చారు. హైకోర్టు ఆదేశాలు, జీహెచ్ఎంసీ ఇచ్చిన నోటీసులను సైతం బిల్డర్ బేఖాతర్ చేశాడని తేలింది. సెల్లార్‌తోపాటు జీ ప్లస్ 5 అంతస్తులు కలిగిన ఈ భవనం అక్రమ నిర్మాణం అంటూ 2024 ఫిబ్రవరిలోనే నిర్ధారించారు. అయినా బిల్డర్ పట్టించుకోకుండా నిర్మిస్తూనే ఉన్నాడు. దానిపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు కూడా ఆదేశించింది. జూన్‌లో జీహెచ్ఎంసీ మరోసారి నోటీసులు పంపింది. అయినా బిల్డర్ పట్టించుకోలేదు. దీంతో హైడ్రా రంగ ప్రవేశం చేసింది. స్వయంగా రంగనాథ్ వచ్చి చూశారు. అక్రమ నిర్మాణమే అని నిర్ధారించుకున్న తరువాత ఈ ఉదయం నుంచి కూల్చివేత పనులు ప్రారంభించారు.

## 12 మంది భార్యలు.. 102 మంది సంతానంతో ఏకంగా ఊరునే సృష్టించాడు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఉగాండాలో ఓ వ్యక్తి ఏకంగా తన కుటుంబ సభ్యులతో చిన్న గ్రామాన్నే సృష్టించాడు. పన్నెండు మందిని పెళ్లి చేసుకుని తనకున్న వందలాది ఎకరాల్లో తలో ఇల్లు నిర్మించి ఇచ్చాడు. భార్యల ద్వారా కలిగిన సంతానం పెరిగి పెద్దయ్యాక మిగతా స్థలంలో ఇల్లు కట్టుకున్నారు. దీంతో వందలాది ఎకరాల సాగు భూమి కాస్తా చిన్నపాటి గ్రామంగా మారిపోయింది. ఉగాండాలోని ఆ ఊరిపేరు ముకిజా.. ఆ ఊరు సృష్టికర్త పేరు మూసా హసహ్యా కసేరా. ప్రస్తుతం కసేరా వయసు 67 ఏళ్లు.ఆయనకు 12 మంది భార్యలు, వారి ద్వారా 102 మంది సంతానం. ఆ సంతానం ద్వారా 578 మంది మనవలు, మనవరాళ్లు. వీరందరినీ పోషించేందుకు, నివాసం ఉండడానికి కసేరాకు ఉన్న వ్యవసాయ భూమి కాస్తా కరిగిపోయింది. ఇప్పుడు ఆ కుటుంబ సభ్యుల సంఖ్య 795 కు చేరింది. కసేరా సంతానంలో అందరికన్నా చిన్న మనవడికి ఇప్పుడు ఐదేళ్లు. వందలాదిగా ఉన్న మనవలు, మనవరాళ్ల పేర్లు గుర్తుంచుకోలేక కసేరా ఓ రిజిస్టర్ మెయింటెయిన్ చేస్తున్నాడట. కసేరా కుటుంబ సభ్యులు ప్రస్తుతం చుట్టుపక్కల గ్రామాల్లో కూలీ పనులకు వెళుతున్నారు.

# ముక్కోటి ఏకాదశి రోజు ఉపవాసం ఎందుకు ఉండాలి.. పురాణాలు ఏం చెబుతున్నాయి..




**హైదరాబాద్ పెన్ పవర్:**హిందూ పురాణాల ప్రకారం ఏకాదశి.. చాలా పవిత్రమైన రోజు... ఇక ముక్కోటి ఏకాదశి అంటే మహా పవిత్రమైన రోజని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు. ఈ ఏడాది ముక్కోటి ఏకాదశి జనవరి 10 వ తేది వచ్చింది. ఆ రోజున ముక్కోటి దేవతలు కలిసి శ్రీమన్నారాయణుని దర్శించుకున్నారని పురాణాలు చెబుతున్నాయి. మధు.. కైటవులు అనే రాక్షసులకు .. విష్ణుమూర్తి ... ఉత్తర ద్వార దర్శనం కల్పించి..ముక్తిని ప్రసాదించాడు. అందుకే ఆ రోజు ఉత్తరద్వార ముఖంగా స్వామిని దర్శించుకొని ఉపవాస దీక్షను పాటిస్తారు. ముక్కోటి ఏకాదశి ( జనవరి 10)రోజున ఎందుకు ఉపవాసం ఉండాలో తెలుసుకుందాం.

ముక్కోటి ఏకాదశి రోజున ఉపవాసం ఉన్న వారికి వైకుంఠప్రాప్తి కలుగుతుందని విష్ణువు వరమిచ్చాడు. పుష్య మాసం శుక్ల పక్షం .. ఏకాదశి రోజు ( జనవరి 10 ) ముర అనే రాక్షసుడు బియ్యంలో దాక్కుంటాడని, అందుకే బియ్యంతో చేసిన ఏ పదార్థం తినకుండా ఉండాలని అంటారు. అదే రోజు మురాసురుడు అనే రాక్షసుడిని శ్రీమన్నారాయణుడు సంహరించారు. అందుకే ముక్కోటి ఏకాదశి రోజున కేవలం తులసి నీళ్లే స్వీకరిస్తారు. ఆ రోజున భక్తులంతా ఉత్తర ద్వార ముఖంగా స్వామి దర్శించుకొని ఉపవాస దీక్షను పాటిస్తే సకలైశ్వర్యాలూ సిద్ధిస్తాయని పండితులు చెబుతున్నారు.

**పద్మ పురాణం ప్రకారం..**

పద్మ పురాణం ప్రకారం విష్ణువునుంచి ఉద్భవించిన శక్తి ... ముర అనే రాక్షసుడిని సంహరించిన రోజు ముక్కోటి ఏకాదశి. ముర అనే రాక్షసుడి దురాగతాలు భరించలేక దేవతలు విష్ణువును శరణువేడగా ఆయన వాడితో తలపడి వాడిని సంహరించేందుకు ప్రత్యేక అస్త్రం కావాలని గ్రహించి బదరికాశ్రమంలోని హైమావతి గుహలోకి ప్రవేశిస్తాడు. అక్కడ విశ్రమిస్తున్న విష్ణువు.. ముర అనే రాక్షసుడిని సంహరించేందుకు ప్రయత్నించగా ఆయన నుంచి ఒక శక్తి ఉద్భవించి తన కంటి చూపుతో మురను కాల్చి వేసింది. అప్పుడు విష్ణువు సంతసించి.. తనలో నుంచి ఉద్భవించిన శక్తికి ఏకాదశి అని పేరు పెట్టి వరం కోరుకోమని చెప్పాడు. విష్ణువు వరమివ్వడంతో.. ఏకాదశి ఇలా అడుగుతుంది. ఈ రోజున ఉపవాసం ఉన్న వారి పాపాలను సంహరించాలని ఆమె కోరింది. దాంతో విష్ణువు ముక్కోటి ఏకాదశి రోజున ఉపవాసం ఉన్న వారికి వైకుంఠప్రాప్తి కలుగుతుందని విష్ణువు వరమిస్తాడు. ముక్కోటి ఏకాదశి రోజు ముర బియ్యంలో దాక్కుంటాడని, అందుకే బియ్యంతో చేసిన ఏ పదార్థం తినకుండా ఉండాలని అంటారు.

ముర ...అంటే... తామసిక, రాజసిక గుణాలకు, అరిషడ్వర్గాలకు ప్రతీక. వీటిని ఉపవాస జాగరణల ద్వారా జయిస్తే సత్వ గుణం లభించి తద్వారా ముక్తికి మార్గం ఏర్పడుతుంది. వరి అన్నంలో ముర నివాసం ఉంటాడు కనుక మందబుద్ధిని ఇచ్చి, జాగురూకతను దెబ్బతీస్తాడని అంతరార్థం. ఏకాదశినాడు ఉపవాసం ఉండి, ద్వాదశినాడు అన్న దానం చేస్తారు. ఒకరోజు భోజనం చేయకుండా తరువాతి రోజు చేయడం వలన నాలుకకు భోజనం రుచి తెలుస్తుంది. అలాగే ఇదే రోజున గీతోపదేశం జరిగింది కాబట్టి.. భగవద్గీతను కూడా దానం చేస్తారు.

# కేరళలో రోడ్డు ప్రమాదం..టూరిస్ట్ బస్, కారు ఢీ.. ఇద్దరు అయ్యప్ప భక్తులు మృతి, ముగ్గురుకి తీవ్రగాయాలు




**హైదరాబాద్ పెన్ పవర్:**కేరళలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది..టూరిస్ట్ బస్సు, కారు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు అయ్యప్ప భక్తులు చనిపోయారు. మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ వారిలో చిన్నారులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ ప్రమాదం శనివారం ( జనవరి 4, 2025) అర్ధరాత్రి 11.30 సమయంలో కొల్లాం జిల్లా చడియమంగళం సమీపంలోన నెట్టతార వద్ద జరిగింది. ఈ ప్రమాదంలో అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లి వస్తుండగా యాక్సిడెంట్ జరిగింది. మహారాష్ట్ర రిజిస్టర్ కారులో తమిళనాడుకు చెందిన ఓ కుటుంబం శబరి మళకు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులిద్దరు శరవణన్(30), షణ్ముగ(70) స్పాట్ లో నే చనిపోయారు. వీరిద్దరు నాగర్ కోయిల్ కు చెందినవారుగా గుర్తించారు.

ప్రమాదంలో కారు పూర్తిగా ధ్వంసమైంది. ముగ్గురు గాయపడ్డారు..వీరిలో ఇద్దర చిన్న పిల్లలు ఉ న్నారు. తీవ్రగాయాలైన వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది.

టూరిస్టు బస్సును ఢీకొట్టిన సమయంలో కారు రాంగ్ రూట్ లో ఓవర్ టేక్ చేసేందుకు ప్రయత్నించారిన టూరిస్టు బస్సు డ్రైవర్ స్పష్టం చేశారు.

## ఆరోగ్య శ్రీ మంచిదా? హెల్త్ ఇన్సూరెన్స్ బెటరా?

# జనం ఏమనుకుంటున్నారు?

హైదరాబాద్ పెన్ పవర్:ఆరోగ్యశ్రీ కన్నా మెరుగైన హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకువస్తుంది కూటమి ప్రభుత్వం చెబుతోంది. అయితే ఆరోగ్య శ్రీ కంటే ఎలా మెరుగైందో చెప్పాలంటూ విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఆరోగ్య శ్రీ వల్ల ప్రభుత్వ ఖజానా పై భారం పడుతుంది. ప్రయివేటు ఆసుపత్రులకు కోట్ల రూపాయల నిధులను చెల్లించాల్సివస్తుంది. ఏటా వందల కోట్ల రూపాయలు దీనికి ఖర్చు చేయాల్సి వస్తుంది. అందుకే దీనికి విరుగుడుగా ఆరోగ్య శ్రీని ఎత్తివేసి ఎన్టీఆర్ హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని అమలుచేయాలన్న ఆలోచనను చేస్తుంది. అయితే దీనిని ప్రయివేటు ఆసుపత్రులతో పాటు బీమా కంపెనీలు కూడా ఏ మేరకు సహకరిస్తాయన్నది మాత్రం అనుమానంగానే ఉంది. సహజంగా బీమా అంటేనే పూర్తి స్థాయిలో డబ్బులు రావు.




**ఆరోగ్యశ్రీ అయితే...?**

అయితే బీమా సౌకర్యం ఉంటే ముందు చికిత్స ప్రారంభిస్తారు. అలాగే ఆరోగ్య శ్రీ కార్డు ఉన్నప్పటికీ అదే తరహాలో చికిత్సను ప్రారంభిస్తారు. అయితే ఆరోగ్య శ్రీ కింద చికిత్స అందితే ఆ సొమ్మును ప్రభుత్వం ఆ ఆసుపత్రికి అందచేయాల్సి ఉంటుంది. ఆరోగ్య శ్రీ పథకం దుర్వినియోగం అయినట్లు కూడా అనేక వార్తలు వచ్చాయి. వైద్యం అందించకుండానే దొంగ బిల్లులు పెట్టి అనేక ఆసుపత్రులు ప్రభుత్వ సొమ్మును దోచుకుంటున్నట్లు గతంలో ఆరోపణలు వినిపించాయి. దీనిని అరికట్టేందుకు బీమా సౌకర్యం ఒకరకంగా మేలు చేస్తుందన్నది వాస్తవమే. ఎందుకంటే బీమా కంపెనీలు కేవలం ప్రీమియం ప్రభుత్వం చెల్లిస్తే చాలు వైద్యానికి అయ్యే ఖర్చులో కొంత మొత్తాన్ని చెల్లిస్తుంది. దాదాపు ఎనభై శాతం డబ్బులు చెల్లించే బీమా కంపెనీలున్నాయి. అయితే కొన్ని రకాల వ్యాధులకు మాత్రమే బీమా సౌకర్యం లభిస్తుంది. ఆసుపత్రి యాజమాన్యాలు ఇప్పటికే ఈ విషయాన్ని స్పష్టం చేయడం కూడా ఒకింత ఆందోళన కలిగిస్తుంది.

**1.43 కోట్లకు బీమా...**

రాష్ట్రంలో ప్రస్తుతం ఆరోగ్యశ్రీ లబ్దిదారులు ఒక కోటి 43 లక్షల కుటుంబాలు ఉన్నాయి వీరందరి తరుపున కూటమి ప్రభుత్వమే హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం కడుతుంది. ఒక్కొక్క కుటుంబానికి ఏడాదికి 2.5 లక్షల వరకు లబ్ది చేకూరుతుంది .అంతకు మించితే ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా మిగిలిన మొత్తం చెల్లిస్తుంది. దీని వల్ల లబ్దిదారుడికి ఒక్క రూపాయి కూడా అదనంగా పడదని చెబుతుంది. ప్రైవేట్ గా హెల్త్ ఇన్సూరెన్స్ కట్టేవారికి ఇటువంటి సదుపాయాలు వస్తాయో అంతకుమించి ప్రయోజనాలు కూటమి ప్రభుత్వం కలిస్తుంది. గత ప్రభుత్వంలో వైద్యం కోసం ఆరోగ్యశ్రీ కి సంబంధించిన నెట్ వర్క్ హాస్పిటల్స్ కి వెళ్తే చికిత్స అంత తొందరగా చేసేవారు కాదు ప్రభుత్వం నుంచి వారికి డబ్బులు అంతో ఇంతో పడితేనే చికిత్స చేసేవారు ఈ విధానినికి స్వస్తి చెప్పామని కూటమి ప్రభుత్వం చెబుతోంది.

**లొసుగులు కూడా...**

ప్రజలకు కావాల్సింది మెరుగైన వైద్యం, విద్య ఇవన్నీ కూటమి ప్రభుత్వం చేస్తుందని అధికార పార్టీ చెబుతున్నప్పటికీ బీమా అనగానే ప్రజల్లో ఒకరకమైన ఆందోళన నెలకొంది. దీంతో పాటు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో కొన్ని బీమా కంపెనీలకు మాత్రమే అనుమతి ఉంటుంది. ఇలా బీమా సౌకర్యం ఏర్పాటు చేయడంలోనూ అనేక ఇబ్బందులున్నాయి. బీమా మొత్తం కంపెనీ చెల్లించడానికి నిరాకరిస్తే ఆ మొత్తాన్ని ఆసుపత్రి యాజమాన్యం రోగి బంధువుల నుంచి వసూలు చేసే అవకాశాలు లేకపోలేదంటున్నారు. మొత్తం మీద ఆరోగ్య శ్రీని ఎత్తివేసి దాని స్థానంలో బీమా సౌకర్యం కల్పించడంలో కొంత సర్కార్ ఖజానాకు చిల్లు పడే అవకాశం తప్పుతున్నా ప్రజలకు మాత్రం ఇబ్బందులు తప్పవని వైద్యులు చెబుతున్నారు. దీనిని అమలు చేస్తే గాని దానిలోని లోపాలు, లొసుగులు బయటకువచ్చే అవకాశం లేదు.

## సంక్రాంతి సినిమా రేట్లు పెంచారో.. పెరిగిన కాస్త పరపతి కూడా పడిపోతుందిగా?

హైదరాబాద్ పెన్ పవర్:ఆంధ్రప్రదేశ్ లో సినిమా ధరలను పెంచేశారు. సంక్రాంతి పండగకు విడుదలయ్యే సినిమాలకు అధిక ధరలకు విక్రయించేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చేసింది. రోజుకు ఐదు షోలకు కూడా అనుమతి ఇచ్చింది. తెలంగాణలో సంధ్య థియేటర్ జరిగిన తర్వాత కూడా ఏపీ ప్రభుత్వం టాలీవుడ్ ను దూరం చేసుకోలేక ఈరకమైన నిర్ణయం తీసుకుందన్న విమర్శలు సోషల్ మీడియాలో బహిరంగంగా వినిపిస్తున్నాయి. అయితే ఆ సంఘటన ఏపీలో జరగకపోవడంతో అక్కడి ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేస్తుందనుకోవాలి. అలాగే హీరోలు, సినీ నటులు థియేటర్లకు రాకుండా కూడా ముందు జాగ్రత్త చర్యలు తీసుకునే అవకాశముంది. ఒక్కొక్క టిక్కెట్ ధరను ఆరువందల రూపాయల వరకు పెంచారు.




**నిర్ణయం తీసుకోకపోయినా...**

అయితే తెలంగాణలో ఇప్పటి వరకూ సంక్రాంతి సినిమాలకు సంబంధించి టిక్కెట్ల ధరలపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ నెల 10వ తేదీన గేమ్ ఛేంజర్ విడుదల కానుండటంతో పాటు బాలకృష్ణ సినిమా డాకూ మహారాజ్, వెంకటేశ్ నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు విడుదలవుతున్నాయి. ఈ సినిమాలకు టిక్కెట్ల ధరలను పెంచాలని నిర్మాతలు సహజంగా కోరే అవకాశముంది. ఇప్పటికే తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు పోలీసు ఉన్నతాధికారులతో చర్చించి టిక్కెట్ల ధరల పెంపు, అదనపు షోలకు అనుమతులపై చర్చించినట్లు చెబుతున్నారు. అయితే నిర్ణయం మాత్రం ఇంకా బయటకు వెల్లడి కాలేదు.

**అనుమతిస్తే మాత్రం...**

ఒకవేళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం టిక్కెట్ ధరల పెంపునకు అనుమతి మంజూరు చేస్తే మాత్రం మొన్న పెరిగిన పరపతి మాత్రం దిగజారే అవకాశముంటుంది. ఎందుకంటే అల్లు అర్జున్ అరెస్ట్ తో కొంత ఇమేజ్ పెంచుకున్న తెలంగాణ సర్కార్ తిరిగి అదే తప్పును చేస్తే మాత్రం ప్రజలు ఓస్ ఇంతేనా? అన్న రీతిలో పెదవి విరుస్తారన్నది గ్యారంటీ. ఇటీవల టాలీవుడ్ పెద్దలతో జరిగిన సమావేశంలోనూ టిక్కెట్ల ధరల పెంపుదల, బెనిఫిట్ షోలకు అనుమతి లేదని చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఒకవేళ ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంటే కేవలం దిల్ రాజు కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారన్న విమర్శలను ఎదుర్కొనక తప్పదు. ఇప్పటికే సోషల్ మీడియాలో దీనిపై కామెంట్స్ కనపడుతున్నాయి. ఏపీలో ధరలు పెంచడంతో ఇక్కడ కూడా ధరలు పెంచాలని నిర్మాతలు కోరుతున్నారు. మరి రేవంత్ సర్కార్ ఏం చేస్తుందన్నది వేచి చూడాల్సిందే.

## అవసరమైతే తప్ప ఉదయం బయటకు రాకండి.. వాతావరణ శాఖ అలెర్ట్




హైదరాబాద్ పెన్ పవర్:ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో చలి వణికిస్తుంది. మరో రెండు రోజులు చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఐదు రోజుల పాటు చలితీవ్రత కొనసాగుతుందని కూడా అధికారులు పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. తెలంగాణలోని కొన్ని జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. అవసరమైతే తప్ప ఉదయం వేళ బయటకు వెళ్లవద్దని అధికారులు సూచిస్తున్నారు. కురుస్తున్న మంచు, చలిగాలుల తీవ్రతతో ఆరోగ్యకరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశముందని, అందుకే ప్రజలు వీలయినంత మేరకు ఇళ్లకే పరిమితమయితే మంచిదన్న సూచనలను వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**ఎల్లో అలెర్ట్...**

ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు అన్నిజాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. మంకీ క్యాప్ లు, జెర్కిన్ లు, స్వెట్టర్లు ధరించిన తర్వాత మాత్రమే బయటకు రావాలని చెబుతున్నారు. ఈ చలిగాలుల తీవ్రతకు ఎక్కువ మంది జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లునొప్పులు వంటి వ్యాధులతో బాధపడుతున్నారని అధికారులు తెలిపారు. న్యుమోనియా సంబంధిత వ్యాధులున్న వారు, అస్మా రోగులు అస్సలు బయటకు రాకపోవడమే మంచిదన్న సూచనలు వెలువడుతున్నాయి. ఉదయం పది గంటల వరకూ ఎండ రాకపోవడంతో పాటు చలిగాలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ఆరోగ్యకరమైన ఇబ్బందులు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు.

**ఐదు డిగ్రీల ఉష్ణోగ్రతలు...**

ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో గత రెండు రోజులుగా కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఈరోజు జి.మాడుగులలో 5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. చింతపల్లి, డుంబ్రిగూడలో 7, పాడేరులో 9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం 10 గంటలైనా మంచు కురుస్తూనే ఉంది. దీంతో చలిమంటలతో జనం ఉపశమనం పొందుతున్నారు. మరో 5 రోజుల పాటు తీవ్రమైన చలి ఉంటుందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. తెలంగాణలోని ఆదిలాబాద్ ఏజెన్సీలోనూ చలిగాలుల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు చలిమంటలతో దాని నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్నారు. పొలం పనులకు వెళ్లే వారు కూడా మధ్యాహ్నం నుంచి బయలుదేరి వెళుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

## హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని మినర్వా హొటల్‌లో భారీ అగ్ని ప్రమాదం

హైదరాబాద్ పెన్ పవర్: హిమాయత్ నగర్‌లోని మినర్వ హొటల్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. హొటల్‌లోని కిచెన్ ఎగ్జాస్ట్ నుంచి మంటలు రేగాయి. ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. స్థానికులు ఇచ్చిన సమాచారం అందుకున్న నారాయణగూడ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఏ మేరకు ఆస్తి నష్టం జరిగిందన్నది తెలియరాలేదు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. హైదరాబాద్ లో మరో చోట కూడా అగ్ని ప్రమాదం జరిగింది. రంగారెడ్డి జిల్లా మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ వద్ద లారీ పార్కింగ్‌లో షార్ట్ సర్క్యూట్‌తో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. మంటలు ఎగసి పడుతున్నాయి. మంటలకు తోడు గాలి, దట్టమైన పొగ కమ్ముకోవడంతో స్థానికులు చాలా ఇబ్బందిపడ్డారు. షార్ట్ సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు రేగి మెకానిక్ షెడ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఘటనా స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చారు. నష్టం10 లక్షల వరకూ ఉండొచ్చని అంచనా.

# తాజా రిపోర్టు.. కాఫీ.. టీ తాగితే ఆ క్యాన్సర్లకు చెక్!



**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికా క్యాన్సర్ సొసైటీకి చెందిన 'క్యాన్సర్' అనే జర్నల్ లో ప్రచురించిన విషయాన్ని చెప్పే ముందు.. ఒక అంశాన్ని ప్రస్తావించటం మా బాధ్యతగా భావిస్తున్నాం. కొన్ని అధ్యయనాలు.. వాటికి సంబంధించిన వివరాలు మీడియాలో చదువుతుంటాం. అయితే.. ఇందులోని విశ్వసనీయత ఎంతన్నది ఒక ప్రశ్న. ఎందుకంటే.. ఒక అంశంపై ఒకసారి పాజిటివ్ గా చెప్పిన తర్వాత.. కొంతకాలానికి దానికి విరుద్ధమైన వాదనను వినిపిస్తూ అధ్యయనాలు రావటమే దీనికి కారణం. అయితే.. ఇక్కడ పాయింట్ ఏమంటే.. సదరు అధ్యయన రిపోర్టు వందల పేజీల్లో ఉంటుంది. అందులో 'షరతులు వర్తిస్తాయి' లాంటి పాయింట్లు ఉంటాయి.కానీ.. విషయాన్ని చెప్పే ముందు.. అందరిని ఆకర్షించే పాయింట్ ను బేస్ చేసుకొని కథనాన్ని హైలెట్ చేస్తారు. కాబట్టి.. ఇప్పుడు మేం చెప్పే సమాచారాన్ని అవగాహన కోసం మాత్రమే తీసుకుంటే సరి. ఫలానా సొసైటీ ఫలానా తీరుతో చెప్పింది కాబట్టి.. ఇప్పటికే ఉన్న అలవాట్లను మార్చుకోవటం సరికాదు. అలా అని.. ఏదైనా సరే.. అతిగా వినియోగించటం సరికాదు. అధ్యయనానికి సంబంధించిన అంశాల్ని ఎవరికి వారు తమ సొంత విచక్షణకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని చెప్పటం మా ధర్మమని భావిస్తున్నాం. అసలు విషయం ఏమంటే.. అమెరికాకు చెందిన క్యాన్సర్ సొసైటీ తాజాగా చేసిన అధ్యయనంలో టీ.. కాఫీలు తరచూ తాగే వారిలోతల.. మెడ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుముఖం పడతాయని పేర్కొన్నారు.

అంతేకాదు.. నోరు.. గొంతు.. స్వరపేటిక క్యాన్సర్ లను సైతం టీ.. కాఫీలు అరికట్టే వీలుందని వెల్లడిస్తున్నారు. ఇందుకోసం పద్నాలుగు అధ్యయనాల నుంచి సేకరించిన సమాచారాన్ని ఇందులో పొందుపర్చారు. ఇంటర్నేషనల్ హెడ్ అండ్ నెక్ క్యాన్సర్ ఎపిడెమాలజీ కన్సార్టియం ఈ అధ్యయనాలను నిర్వహించారు. 9500 మంది తల.. మెడ క్యాన్సర్ రోగులను పరీక్షించటంతో పాటు క్యాన్సర్ నుంచి బయటపడిన 15,700 మందిని సైతం అధ్యయనం చేసిన వారు.. నిత్యం కాఫీ.. టీ తీసుకుంటున్న వారిలో మెడ.. తల క్యాన్సర్ లక్షణాలు తగ్గుముఖం పట్టినట్లుగా గుర్తించినట్లు పేర్కొన్నారు.

ఈ అధ్యయనం ప్రకారం అసలు కాఫీ.. టీ తాగని వారితో పోలిస్తే.. రోజుకు నాలుగైదు కప్పుల కాఫీ తీసుకునే వారిలో 17 శాతం క్యాన్సర్ కారకాలు తగ్గుముఖం పడతాయని.. రోజు మొత్తంలో ఎక్కువ కాఫీ తీసుకునే వారిలో నోటి క్యాన్సర్ లక్షణాలు 30 శాతం తక్కువగా ఉంటే.. గొంతు క్యాన్సర్ కారకాలు 22 శాతం తక్కువగా ఉంటాయని తెలిపారు. నిత్యం 3-4 కప్పుల కాఫీ తాగే వారికి గొంతు కింద భాగంలో వచ్చే హైపోఫారింజీల్ క్యాన్సర్ లక్షణాలు 41 శాతం తక్కువగా ఉంటాయి.అదే సమయంలో రోజుకు ఒక్క సారైనా టీ తాగే వారిలో 9 శాతం వరకు తల.. మెడ క్యాన్సర్ కారకాలు తక్కువగా ఉంటాయని.. అదే పనిగా టీ తాగినా ఇబ్బందులు తప్పవని పేర్కొన్నారు. ఎక్కువగా టీ తాగే వారిలో హైపోఫారింజీల్ క్యాన్సర్ లక్షణాలు 38 శాతం ఎక్కువగా ఉంటాయని వార్నింగ్ ఇచ్చింది. సో.. ఏదైనా సరే మితంగా తీసుకుంటేనే మంచిది.

# తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది:ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు.నేను రాజకీయాల్లోకి వచ్చాక తెలుగు స్పష్టంగా నేర్చు కున్నారు..అప్పుడే నాకు తెలుగు భాష ప్రాముఖ్యత అర్థమయిందన్నారు ప్రతిఒక్కరూ తెలుగు భాషా ఉన్నతికి కృషి చేయాలన్నారు వివేక్ వెంటకస్వామి. మా వ్యాపారంలో అన్ని రాష్ట్రాల్లో ఉన్న తెలుగు వారు సహకరిస్తున్నారు..తెలుగు మహాసభలకు హాజరైన తెలుగు వ్యాపార వేత్తలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కోరారు. మరోవైపు తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.. ఆయన కుటుంబ సభ్యులంతా తెలుగు మాట్లాడటం తప్పని సరి చేసినట్లు చెప్పారు. నా మనవళ్లు, మనవరాళ్లకు తెలుగు ఖచ్చితంగా మాట్లాడాలని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు వివేక్ వెంకటస్వామి. ప్రపంచ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ లో హెచ్ ఐసీసీ నోవాటెల్ లో శుక్రవారం (జనవరి 3, 2025) ప్రారంభమయ్యాయి.. మూడు రోజుల పాటు కొనసాగిన ఈ తెలుగు మహాసభల్లో ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఉంటున్న తెలుగు ప్రముఖులు, కవులు, సినినటులు, రచయితలు, తెలుగు భాషాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెలుగు మహాసభల ముగింపు వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. వీరితోపాటు సినీ నటులు జయ సుధా , జయ ప్రధ , మురళి మోహన్ , సాయి కుమార్, నిర్మాత అశ్విని దత్ వంటి సినీ ప్రముఖులు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సినీ ప్రముఖులకు సన్మానకార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు, సంక్రాంతి సంబురాలు అందరిని అలరించాయి.

# బాత్రూంకు వెళ్లి వస్తానని చెప్పి పెళ్లి పీటల మీద నుంచి వధువు జంప్

**యూపీలో డబ్బు, నగలతో పరారైన పెళ్లికూతురు**

**మీడియా ముందు వాపోయిన 40 ఏళ్ల పెళ్లి కొడుకు**

**రూ.30 వేలు కమీషన్ ఇచ్చి రెండో పెళ్లి కుదుర్చుకున్నట్లు వెల్లడి**



**హైదరాబాద్ పెన్ పవర్:**గుడిలో వివాహం జరుగుతోంది.. పూజారి మంత్రాలు చదువుతుండగా అర్జెంట్ అవసరమని చెప్పి వధువు బాత్రూంకు వెళ్లింది. అంతే, మళ్లీ తిరిగిరాలేదు. ఒంటిమీదున్న నగలతో పాటు చేతికందిన డబ్బుతో పరారైంది. యూపీలోని ఖాజ్ని ఏరియాలో చోటుచేసుకుందీ ఘటన. దీంతో మోసపోయానంటూ 40 ఏళ్ల వరుడు మీడియాను ఆశ్రయించాడు.

**అసలేం జరిగిందంటే..**

ఖాజ్ని ఏరియాకు చెందిన ఓ వ్యక్తికి గతంలోనే వివాహం జరిగింది. అయితే, భార్య చనిపోవడంతో మరో వివాహం చేసుకోవాలని ఇటీవల ప్రయత్నాలు ప్రారంభించాడు. మధ్యవర్తికి రూ.30 వేలు కమిషన్ ఇచ్చి ఓ సంబంధం కుదుర్చుకున్నాడు. వివాహ ఖర్చులు భరించడంతో పాటు వధువుకు పలు ఆభరణాలు చేయించేందుకు ఒప్పుకున్నాడు. అనుకున్న ముహూర్తానికి గుడిలో పెళ్లి ఏర్పాట్లు చేశాడు. దగ్గరి బంధువుల సమక్షంలో రెండో పెళ్లికి సిద్ధమయ్యాడు. వధూవరులు ఇద్దరినీ పీటల మీద కూర్చోబెట్టి పూజారి పెళ్లి తంతు నిర్వహిస్తున్నాడు.

ఇంతలో అర్జెంట్ గా బాత్రూంకు వెళ్లాలని చెప్పి వధువు పీటల మీద నుంచి లేచింది. తల్లిని తోడుగా తీసుకుని బాత్రూం వైపు వెళ్లిన వధువు ఎంతకీ తిరిగిరాలేదు. ఏం జరిగిందని పెళ్లికొడుకు తరపు బంధువులు వెళ్లి చూడగా.. బాత్రూం ఖాళీగా ఉండగా, వధువు ఎక్కడా కనిపించలేదు. దీంతో జరిగిన మోసం బయటపడింది. డబ్బు, నగలతో వధువు పారిపోయిందని గుర్తించిన వరుడు మీడియా ముందు తన గోడు వెళ్లబోసుకున్నాడు. ఓ కుటుంబాన్ని ఏర్పరుచుకుందామని చూస్తే ఉన్నదంతా పోగొట్టుకున్నానని ఆవేదన వ్యక్తం చేశాడు.